

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం

22 జూన్ 2025 పేజీలు : 08


## యోగాతో పరిపూర్ణ జీవనం సాధ్యం



- వన్ ఎర్త్, వన్ హెల్త్ నినాదంతో యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం
- రాష్ట్రంలో 2 కోట్ల మంది.. జిల్లాలో 11 లక్షల మంది యోగ సాధనకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు
- హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధనకు సీఎం కృషి : ఎంపీ వేమిరెడ్డి
- జిల్లాలో 7 వేల ప్రదేశాలలో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం : కలెక్టర్ ఆనంద్



03 పేజీలో

## రోడ్డు ప్రమాదాల నివారణే.. లక్ష్యం

> భద్రతా చర్యలపై అధికారులతో సమీక్షించిన మంత్రి ఆనం
>
> అనువసముద్రంపేట దర్గా ఆర్చి వద్ద యాక్సిడెంట్ జోన్ పరిశీలన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

ఆత్మకూరు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఉదయం అనుసముద్రంపేటకు వెళ్లే రోడ్డు దర్గా ఆర్చి వద్ద యాక్సిడెంట్ జోన్ ప్రాంతాన్ని నేషనల్ హైవే అథారిటీ, ఆర్అండ్‌బి, పోలీస్, రెవెన్యూ అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం ఆర్అండ్‌బి అతిథి గృహంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెలలో కృష్ణపట్నం- హుబ్లీ జాతీయ రహదారి 67 నుంచి అనుముసముద్రంపేట దర్గాకి వెళ్లే ఆర్చి రోడ్డు వద్ద ఒకే ప్రాంతంలో ఒకే తరహాగా మూడు ప్రమాదాలు జరగడం దురదృష్టకరంగా మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఎటు వంటి ప్రమాదాలు జరగకుండా చేపట్టాల్సిన అన్ని ముందస్తు చర్యలపై అధికారులతో చర్చించినట్లు మంత్రి ఆనం చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇటీవల తాను రాసిన లేఖపై నేషనల్ హైవే అథారిటీ అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారని చెప్పారు. అవసరమైతే ఆర్అండ్ బి మంత్రి, స్టేట్ హైవే ఉన్నతాధికారులతో మాట్లాడి నేషనల్ హైవే అథారిటీతో సమన్వయం చేసుకుంటూ ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. దర్గా రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు, రేడియం పెయింటింగ్, జాతీయ రహదారిపై వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా అందించినట్లు చెప్పారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం ప్రమాదాల తీవ్రత, సంఖ్య తగ్గిందన్న మంత్రి.. ఈ సంఖ్యను ఇంకా తగ్గించి ఒక్క ప్రమాదం కూడా జరగకుండా ఉండడమే ప్రధాన లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు.

### వంద శాతం హామీలు అమలు..

దేవాదాయ శాఖ గురించి మంత్రి మాట్లాడుతూ.. తిరుమలలో -మిగతా 2లో

## ఎటువంటి రుజువులు లేవు : ఆదాల



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

కనుపర్తిపాడు పరిధిలో సర్వే నెంబర్ 295లో భూమి అహోబిలం మఠం వారిదేనని వారి దగ్గర ఎటువంటి ఖచ్చితమైన రెవెన్యూ రికార్డ్స్‌తో కూడిన రుజువులు లేవని నెల్లూరు మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. వారి దగ్గర రుజువులు ఉంటే కలెక్టర్ దగ్గరికి వెళ్లవచ్చు.. సివిల్ న్యాయస్థానాలకి వెళ్ళవచ్చు.. లేదా ఎవరైనా పెద్ద మనుషుల వద్దకు వెళ్లవచ్చు.. ఇన్ని అవకాశాలు ఉన్న ప్పటికీ కేవలం వారి ఆశ్రమంలో ఎక్కడో రాసి ఉందన్న అంశాన్ని పట్టుకొని తన వద్దకు వచ్చి డబ్బులు అడగడం న్యాయం కాదని మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నెల్లూరులోని రామ్మూర్తినగర్‌లోని ఆయన కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో తనను కలిసిన అహోబిలం మఠం పూజారి వరదరాజన్‌కు అందుకు సంబంధించిన ఏమైనా రుజువులు ఉంటే తీసుకురా.. పరిశీలిస్తానని చెప్పడం జరిగిందన్నారు. గత రెండు రోజులుగా తనపైన, తన పొలంపై నిరాధార ఆరోపణల ప్రచారం జరుగుతుండడం బాధాకరమని ఆయన అసహనం వ్యక్తం చేశారు. కేవలం ఉదయం నుండి సాయంత్రంలోపు అన్ని ఫెక్ పత్రాలు సృష్టించి తన పొలం మాది కాదని, వేరొకరికి చెందిందని దౌర్జన్యంగా బోర్డులు పెట్టడమనేది తాను ఇంతవరకు ఎప్పుడు ఎక్కడ చూడలేదని వ్యాఖ్యానించారు. హడావుడిగా తహసిల్దారు ఒక ప్రకటన చేయడం, వీఆర్వో నేరుగా పొలం దగ్గరికి వెళ్లి తన పొలం వేరొకరిది అనేవిధంగా బోర్డు నాటి ఫోటోలు తీయించుకోవడం ఎక్కడా చూడలేదన్నారు. తన పొలంలోకి వచ్చే ముందు ప్రభుత్వ నిబంధన ప్రకారం ఒక పద్ధతి ఉంటుందని, నోటీసులు ఇవ్వాలని, అలాంటిది ఏది కూడా రెవెన్యూ అధికారులు పరిగణలోకి తీసుకోకుండా -మిగతా 2లో

## దైనందిన జీవితంలో.. యోగా భాగం కావాలి

- కోవూరులో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు
- యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం
- స్కూల్స్‌లో ప్రతిరోజూ ఓ గంట యోగ సాధన చేయించాలి
- ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



వివరాలు 3లో

# అనధికార లేఅవుట్లపై టౌన్ ప్లానింగ్ అధికారుల ఉక్కుపాదం



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** అనధికార లేఔట్లలో భవనాలు నిర్మించినట్లయితే అటు వంటి భవనాలను అనధికారకంగా గుర్తించి ఏపీ మున్సిపల్ కార్పొరే షన్ చట్ట ప్రకారం చర్యలు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ. నందన్ ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ అధికారులు చేపడుతున్నారు. నగరపాలక సంస్థ పరిధిలో అక్రమ లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేయ కూడదని, అటువంటి లేఅవుట్లలలో భవన అనుమతులు పొందుట వీలు కాదని, ఆ లేఅవుట్ ప్లాట్లకు ఆర్థిక సంస్థలు, బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయరని నగరపాలక సంస్థ అధికారులు తెలిపారు. కొనుగోలు దారులు తప్పుడు యాజమాన్య హక్కుల వివాదాలకు, ద్వంద్వ రిజిస్ట్రే షన్లకు, చట్టపరమైన వివాదాలకు గురయ్యే అవకాశం ఉందని, ఇటు వంటి పరిణామాలను నివారించడానికి, ప్రజలు ఆర్ఈఆర్ఏలో నమో దు చేయబడిన లేఅవుట్లలో మాత్రమే ప్లాట్లు కొనుగోలు చేయాలన్నారు. అక్రమ లేఅవుట్లను అరికట్టే ప్రయత్నంలో భాగంగా, పట్టణ, గ్రామీణ ప్రణాళిక సంచాలకులు (డీటీసీపీ) కార్యాలయంలోని సీనియర్ అధికారులు, ప్రాంతీ య పట్టణ, గ్రామీణ ఉప సంచాలకులు (ఆర్డీడీటీపీలు), పట్టణ అభివృద్ధి సంస్థ అధికారులు, మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ పట్టణ ప్రణాళిక అధికారులు కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యం గా, డీటీసీపీ కార్యాలయానికి తరచుగా ఫిర్యాదులు వచ్చే యుఎల్‌బిలు, యుడిఎలలో ఆకస్మిక తనిఖీలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ తనిఖీల్లో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలో కొన్ని అనధికార లే-అవుట్లను గుర్తిం చామని, గుర్తించిన అనధికార లే-అవుట్లను ఏపీ మునిసిపల్ కార్పొరేషన్ చట్టం, 1955 ప్రకారం డిటిసిపి సిబ్బంది, మున్సిపల్ అధికారుల సమక్షంలో చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఏపీ లేఔట్స్ రూల్స్ 2017ను అనుసరించి అనధికార లే అవుట్లలోని ప్లాట్లపై ఎలాంటి కొనుగోలు, అమ్మ కం లేదా లావాదేవీలు జరగకుండా, రిజిస్ట్రార్, నెల్లూరు, విద్యుత్ శాఖ వారికి సూచనలు జారీ చేశామన్నారు. ఎలక్ట్రిసిటీ కనెక్షన్లు ఇవ్వకుండా ఎలక్ట్రికల్ శాఖ వారికి కూడా లేఖలు పంపించామని తెలిపారు. అనధికార లే-అవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలకు, లే-అవుట్ యజమాను లకు, లే-అవుట్ నియమాల గురించి వివరణాత్మకంగా తెలియజేశామని, ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లభించవని అధికారులు తెలి పారు. అనధికార లే-అవుట్లలో ప్లాట్లు కొన్నవారికి ప్రభుత్వం నుండి మౌలిక సదుపాయాలు, భవన అనుమతులు మంజూరు చేయబడవని, అనధికార లే-అవుట్లలో భవనాలు నిర్మించినట్లయితే, అటువంటి భవనా లను అనధికారంగా గుర్తించి, మునిసిపల్ కార్పొరేషన్ చట్టం, 1955 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగరపాలక అధికారులు తెలిపారు.

# ఎటువంటి రుజువులు లేవు : ఆదాల

*(మొదటి పేజీ తరువాయి)*

ఈపొలం ఇంకొకరిదని హడావుడిగా రాత్రి కి రాత్రే ప్రకటనలు చేయడం దారుణమన్నారు. వారిపై న న్యాయస్థానంలో ప్రైవేట్ కేసు వేస్తున్నామని మాజీ ఎంపీ ఆదాల చెప్పారు. సర్వే నెంబరు 295లో 1954 లో పొన్నవోలు దశరథరామి రెడ్డి, పొన్నవోలు వేణుగో పాల్ రెడ్డి తదితరులు ఈ పొలాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, అందుకు సంబంధించిన రెవెన్యూ రికార్డు లు కూడా తన వద్ద ఉన్నాయని మీడియా సమావేశంలో మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చూపించారు. పొన్న వోలు దశరథ రామిరెడ్డికి 0.91 సెంట్లు, పొన్నవోలు వేణుగోపాల్ రెడ్డికి 0.91 సెంట్లు భూమిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. పొన్నవోలు దశరథరామిరెడ్డి తన కుమార్తె అయిన సురా మంజులమ్మకు 0.91 సెంట్లు ఇవ్వడం జరిగిందని, వేణుగోపాల్ రెడ్డికి వచ్చిన 0.91 సెంట్లు పొలంను 40 ఏళ్ల కిందట కనపర్తిపాడు నివాసి అయిన రామయ్యకు విక్రయించారన్నారు. ఆ పొలంను రామయ్య 2002లో మురళీకృష్ణమరాజు, కిలారి రమేష్ బాబు అనే వారికి విక్రయం చేశారని ఆయన వివరించారు. 2007లో మురళీకృష్ణమరాజు, కిలారి రమేష్‌బాబు తదితరులు తనకు ఈ భూమిని విక్ర యించారని, అందుకు సంబంధించిన రెవెన్యూ డాక్యు మెంట్స్‌ను మీడియా ప్రతినిధులకు చూపించారు. 1954 నుండి నేటి వరకు రెవెన్యూ రికార్డు పరంగా పక్కాగా డాక్యుమెంట్స్ ఉన్నప్పటికీ ఎవ్వరి ప్రోద్బలంతో అధికారులు తప్పుడు సమాచారాన్ని సృష్టించి తన



ప్రతిష్టను దెబ్బతీసే విధంగా అసత్య ప్రచారాలు చేయ డం బాధాకరమన్నారు. నిజంగా ఏదైనా వివాదం ఉన్నట్లయితే ముందుగా నోటీసులు జారీ చేసి.. కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవో స్థాయి వారితో విచారణ చేయించి తప్పు జరిగి ఉంటే అప్పుడు చట్టపరమైన చర్య లు తీసుకోవాలి కానీ, ఎటువంటి సమాచారం లేకుండా తనకు తెలియకుండా తన పొలంలో సంబంధం లేని వ్యక్తుల బోర్డు పెట్టడం ఏమిటని మాజీ ఎంపీ ఆదాల ప్రశ్నించారు. శుక్రవారం తాను రెవెన్యూ రికార్డులు పరి శీలించగా సర్వే నెంబరు 295లోని భూమి తన పేరు మీదనే ఉందని, అందుకు సంబంధించిన రికార్డులను మాజీ ఎంపీ ఆదాల మీడియా ప్రతినిధులకు అందజే శారు. వీఆర్వో, అహోబిలం మఠం సెక్రటరీ కేసీ వరద రాజన్ ఇరువురుపైన, తన ప్రతిష్ట దెబ్బతీసే విధంగా సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారిపైన న్యాయ స్థానంలో కేసు వేస్తానని చెప్పారు. డైక్లాయిడ్ ఉన్నవన్నీ కరెక్ట్ కాదని, అందుకు సంబంధించిన రికార్డ్స్ అన్ని కరెక్ట్‌గా ఉండాలన్నారు. ఆ పొలం మాదేనని, వారు రుజువు చేస్తే ఇచ్చేందుకు తమకు ఎటువంటి అభ్యం తరం లేదని, వేరొకరి పొలాలను ఆక్రమించుకోవలసిన దౌర్భాగ్యమైన దుస్థితి తమకు లేదని, తాను ఎప్పుడూ కూడా వేరొక ఆస్తిని లాక్కోవడం, దౌర్జన్యం చేయడం, కేసులు పెట్టడం, కొట్టించడం వంటి సంఘటనలు ఇంతవరకు చేయలేదన్నారు. అలాంటి అవసరం తనకు లేదని స్పష్టం చేశారు. నెల్లూరు చెరువు, కనపర్తిపాడు, పొదలకూరు రోడ్డు, నగర శివారు ప్రాంతాల్లో అనేక ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురై ఉన్నాయని, వాటి అన్నింటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని.. ఇల్లు లేని పేదవారికి ఇచ్చి మంచి పరిపాలన అందించితే అంద రూ అభినందిస్తారన్నారు. కానీ ఇలాంటి దుర్మార్గమైన చర్యలను ప్రోత్సహించడం సమంజసం కాదన్నారు. పరువు కలిగిన కుటుంబాలను ఇటువంటి చిల్లరి పనులతో బజారుకు ఈడ్చే హేయమైన చర్యలు మాను కోవాలని సూచించారు. ప్రజలు ఇచ్చిన అవకాశం మరో నాలుగేళ్లు ఉందని, మంచి పాలన అందించి, మంచి కార్యక్రమాలు చేయాలని మాజీ ఎంపీ ఆదాల వ్యాఖ్యానించారు.

ఈ ప్రభుత్వంలో ప్రభుత్వ అధికారుల దగ్గర ఎటువంటి పనులు జరగవని, అందుకే తాము నేరుగా న్యాయస్థానాన్ని ఆశ్రయించి న్యాయం కోరుతా మని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, సిహెచ్ హరిబాబు యాదవ్, ఏసునాయుడు, మల్లు సుధాకర్‌రెడ్డి, షేక్ మొయినుద్దీన్, శ్రీధర్ బాబు, ఆగాల శ్రీనివాస్ రెడ్డి, సందానీ బాషా, వేల్పుల రజిని, షేక్ ఖలీల్, చెరుకూరి మధు, బెల్లంకొండ వెంకయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

*(మొదటి పేజీ తరువాయి)*

ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు దేవాదాయ శాఖ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామన్నారు. త్వరలోనే అన్ని ఆలయాల కు పాలక వర్గాలను నియమిస్తున్నామని, ప్రతి పాలకవర్గంలో ఒక బ్రాహ్మణుడు, ఒక నాయిబ్రాహ్మణుడికి స్థానం కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని ఐదు కోట్లు ఆదా యం దాటిన ప్రధాన ఆలయాల్లో శుచి రుచి గల అన్న ప్రసాదాన్ని భక్తులకు నాణ్యత ప్రమాణాలతో అందించేలా చర్యలు తీసు కున్నామని చెప్పారు. కామన్ గుడ్ ఫండ్ కింద 25 లక్షలు నుంచి కోటి రూపాయల వరకు ఆలయాల మరమ్మత్తులు, పునర్నిర్మా ణానికి చర్యలు తీసుకున్నామని చెప్పారు. నూతనంగా 481 ఆలయాలకు ధూప దీప నైవేద్యం కింద రూ.10 వేలు మంజూరు చేశామని, అర్చకులకు రూ.10 వేల నుంచి 15 వేలకు గౌరవ వేతనాన్ని పెంచామ న్నారు. వేద విద్య అభ్యసించి సర్టిఫికెట్ కలిగిన 600 మంది వేద విద్యార్థులకు ప్రతినెల 3 వేల చొప్పున మూడు సంవత్స రాల పాటు అందిస్తున్నట్లు చెప్పారు. దేవాదాయ శాఖలో ఇచ్చిన ప్రతి హామీని నూటికి నూరు శాతం అమలు చేస్తూ దేవా లయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. సమావేశంలో రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ చందర్, నేషనల్ హైవే డిప్యూటీ మేనేజర్ సుదాన్షు కుమార్, ఆర్డీవో పావని, కమిషనర్ గంగా ప్రసాద్, డీఎస్పీ వేణుగోపాల్, తహసిల్దార్ పద్మజ, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్ అధికారులు, స్థానిక ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి ఆనంపై ప్రశంసల జల్లు..**

ఆత్మకూరు ప్రాంత ప్రజల భద్ర తకు సంబంధించిన విషయంపై మంత్రి ఆనం వెంటనే స్పందించి తీసుకున్న చర్యలు నిజంగా ప్రశంసనీయమైనవని ఆత్మకూరు పట్టణ స్థానికులు మంత్రిపై ప్రశంసల జల్లు కురిపించారు. ఎన్‌హెచ్ 67పై జరుగుతు న్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు సంబంధిత అధికారులకి తాఖీదు జారీ చేయడం ద్వారా, ప్రజల ప్రాణాలను రక్షించే దిశగా మంత్రి వేసిన ప్రతి అడుగు మనందరికీ గర్వకారణంగా వారు పేర్కొన్నారు.

## యాక్సిడెంట్ జోన్ ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి ఆనం



నెల్లూరు-ముంబై జాతీయ రహదారి నుంచి ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాలెం సమీపంలోని అనుసముద్రంపేటకు వెళ్లే రోడ్డు దర్గా ఆర్చి వద్ద యాక్సిడెంట్ జోన్ ప్రాంతాన్ని నేషనల్ హైవే అథారిటీ, ఆర్అండ్‌బి, పోలీస్ అధికారులతో కలిసి శని వారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పరిశీలించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలను గురించి అధికారులు మంత్రికి వివరించారు. భవిష్యత్తులో ఎటువంటి ప్రమాదాలు జరగ కుండా చేపట్టాల్సిన అన్ని ముందస్తు చర్యలపై అధికారులతో మంత్రి ఆనం రామనారాయ ణ రెడ్డి చర్చించారు. దర్గా రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు, జాతీయ రహదారిపై వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టా లని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పావని, ట్రాన్స్‌పోర్టు కమీషనర్ చందర్, తహసీల్దార్ పద్మజా కుమారి, హైవే అథారిటీ, ఆర్అండ్‌బి, పిఆర్ అధికారులు, డిఎస్‌పి వేణుగోపాల్, తెలుగుదేశం నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, కేతా వేణుగోపాలరెడ్డి, సుంకర పెంచల చౌదరి, కేతా విజయభాస్కర్ రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయు డు, గొట్టిగుండాల బుజ్జి రెడ్డి, మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్, చైర్మన్ వెంకటరమణమ్మ, వైస్ సర్దార్, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో పరిపూర్ణ జీవనం సాధ్యం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

యోగా నిత్య జీవితంలో భాగం కావాలని, యోగాతో సంపూర్ణ ఆయురారోగ్యాలు సమకూరతాయని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని నెల్లూరు పరిధిలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో అధికారులు వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొని యోగాపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన యోగా సాధనలో పాల్గొని యోగాసనాలు వేశారు.

**అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2015 జూన్ 21వ తేదీన యోగ దినాన్ని ప్రారంభించారని, అప్పటి నుండి నిరవధికంగా జూన్ 21న ప్రతి సంవత్సరం యోగా దినోత్సవ వేడుకలను జరుపు కోవడం జరుగుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది వన్ ఎర్త్, వన్ హెల్త్ నినాదంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ ఏడాది యోగాకు రాష్ట్రంలో 2 కోట్ల మందికి పైగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, జిల్లాలో 11 లక్షల మంది రిజిస్టర్ చేసుకున్నారన్నారు. జిల్లాలో దాదాపు 7 వేల ప్రాంతాల్లో యోగా సాధన చేస్తుండటం గొప్ప విషయమన్నారు. యోగా వల్ల హెల్త్, వెల్త్.. హ్యాపీ నెస్ ఏర్పడుతుందన్నారు. యోగ వల్ల కొన్ని శారీరక రుగ్మతలను దూరం చేసుకోవచ్చని అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచే వారి పిల్లలకు యోగాసనాలు నేర్పించాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో యోగ ప్రాచుర్యం పొందిందని, ఇతర దేశాలు కూడా యోగ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున జిల్లాలో యోగ కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా యంత్రాంగాన్ని ఆయన అభినందించారు. యోగ వల్ల శరీరంలోని ప్రతి అవయవాలు కదిలి మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయన్నారు. ఆసుపత్రులకు




వెళ్లాల్సిన అవసరం ఉండదని, దైనందిన జీవితంలో ప్రతిరోజు యోగా సాధన చేయాలని ఆకాంక్షించారు.

**జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ..** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో 7 వేల ప్రదేశాలలో సంసిద్ధులైన యోగా ట్రైనర్లతో ఈరోజు నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు. జిల్లాలో సుమారుగా 11 లక్షల మంది నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. డివిజనల్ స్థాయిలో.. మండల, గ్రామ స్థాయిలో యోగా కార్యక్రమాలు నెలరోజులు పాటు నిర్వహించు కోవడం జరిగిందన్నారు. ఈరోజు సుమారుగా పది వేల మంది ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో యోగా కార్యక్రమంలో పాల్గొన్నారని వివరించారు.

**ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ..** యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నెలరోజులపాటు నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాలు చరిత్రలో సువర్ణ అక్షరాలతో నిలిచి పోతాయన్నారు. అంతర్జాతీయ స్థాయిలో యోగాకు ప్రాచుర్యం వచ్చిందన్నారు. కార్యక్రమానికి జిల్లా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారి శ్రీనివాసరావు వ్యాఖ్యతగా వ్యవహరించగా జిల్లా నోడల్ అధికారిగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసర్ ఆర్.కె.యతిరాజు వ్యవహరించారు. సెలీనా, అరుణ సారధ్యంలో యోగా ఆసనాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎవెన్యూ స్కూల్ విద్యార్థినులు సహస్ర, లయశ్రీ, జనన్యా తదితరులు నిర్వహించిన యోగ విన్యాసాలు ఆహుతులను విశేషంగా అలరించాయి. అదేవిధంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు హోల్డర్ అరుణ నిర్వహించిన ఏకపాద పద్మాసనం అలరించింది. కార్యక్రమం అనంతరం యోగా కోఆర్డినేటర్ ప్రసన్నకుమార్, ట్రైనర్లు సుకన్య, శైలజ, పద్మజ, ప్రసూన, గాయత్రి, ప్రసన్న తదితరులను గౌరవించి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ నందన్, డిఆర్ఓ ఉదయ భాస్కర్, ఆయుష్ శాఖ అధికారి గోవిందప్ప, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి మోహన్ రావు, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి, మాజీ మేయర్ భానుశ్రీ, టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, జనసేన నాయకులు నూనె మల్లికార్జున్, గునుగుల కిషోర్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.










# దైనందిన జీవితంలో యోగా భాగం కావాలి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**
ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో కోవూరులో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె కోవూరులోని బాలికల పాఠశాలలో నిర్వహించిన యోగాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు.. వందలాదిగా పాల్గొన్న స్థానిక ప్రజలతో కలిసి ఆమె యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ప్రధాని నరేంద్ర మోడి ఆధ్వరంలో విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం రాష్టానికి గర్వకారణమన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ప్రజలలో స్ఫూర్తి నింపేదుకై చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విశాఖలో నిర్వహించారన్నారు. సంపూర్ణ ఆరోగ్యం యోగాతోనే ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సాధ్యమన్నారు. ప్రతి పాఠశాలలో రోజుకో గంట విద్యార్థినీ, విద్యార్థులకు యోగ శిక్షణా తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. హెల్తీ, వెల్తి, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌ల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు దైనందిన జీవితంలో యోగాసన సాధన చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులతో పాటు బాలికల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ అర్జీల కోసం

# కాల్ సెంటర్ 1100



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ కార్యాలయం తిక్కన ప్రాంగణంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మున్సిపల్ కార్యాలయాల్లో, డివిజనల్ స్థాయిలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమా చారం కోసం 1100కు ఫోన్ చేయవచ్చు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో వుందో సమాచారం తెలుసు కోవడం కోసం కాల్ సెంటర్ నెంబర్ 1100కు ఫోన్ చేసి తెలుసు కోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఆహ్లాదకరం.. అంతర్జాతీయ యోగా దినోత్సవం

▸ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో భారీగా అవగాహన ర్యాలీ ▸ కలెక్టర్‌తో కలిసి విద్యుత్ ఉద్యోగుల యోగాసాధన





**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** జిల్లా కేంద్రమైన నెలూరు లోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం. విద్యుత్ భవన్ ప్రధానకార్యాలయాల్లో విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీరు విజయన్ ఆధ్వర్యంలో శనివారం11వ అంతర్జా తీయ యోగా దినోత్సవ వేడుకలు ఆహ్లాదకర వాతావరణం మధ్య అట్టహా సంగా నిర్వహించారు. తొలుత అవగాహన ర్యాలీ నిర్వహించిన విద్యుత్ అధికారు లు, సిబ్బంది.. కలెక్టర్ ఆనంత్తో కలిసి యోగాసాధన చేశారు. అనంతరం సూపరిండెంటింగ్ ఇంజనీరు విజయన్ మాట్లాడుతూ.. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నగరంలోని విద్యుత్భవన్ ప్రధాన కార్యాలయం తోపాటు నెల్లూరు సర్కిల్ ఆధీనంలో ఉన్న నెల్లూరు టౌన్, రూరల్, కోవూరు, కావలి, ఆత్మకూరు విద్యుత్ ఆపరేషన్ డివిజన్ల పరిథిలోని అన్ని సబ్ డివి జన్లు, విద్యుత్ ఉపకేంద్రాల్లో శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగిం దన్నారు. యోగా అనేది మనిషిని శారీరకంగానూ, మానసికంగానూ ధృఢంగా నిలబెట్టే భారతీయ సంపదన్నారు. యోగాను ప్రోత్స వాంచడం ప్రతి ఒక్కరి భాధ్యతగా స్వీకరించాలన్నారు. ముఖ్యంగా యువతలో ఆరోగ్య వంతమైన జీవనశైలి పట్ల అవగాహన పెంపొందించేందుకు యోగాసాధన ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాసాధనను దైనం దిన జీవన శైలిలో భాగం చేసుకోవాలని సూచించారు. యోగాను రోజువారి దినచర్యలో భాగంగా చేసుకోవడం వల్ల ఆరోగ్యం సురక్షితంగా ఉంటుం దన్నారు. మానసిక ఒత్తిళ్లను జయించేందుకు యోగానే సరైన మార్గమ న్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం 11వ అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని 'యోగాంధ్ర అనే ప్రతిష్టాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం దేశం గర్వించదగ్గ విషయమన్నారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ దృఢసంకల్పం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి ఫలితంగా విశాఖపట్నం వేదికగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంతో దేశ మంతా ఆంధ్రరాష్ట్రం వైపు చూస్తుందన్నారు. విద్యుత్ శాఖ ఆద్వర్యంలో నిర్వ హించిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ఇంజనీ రింగ్, టెక్నికల్, గణాంక. పరిపాలన విభాగాల అధికారులు, సిబ్బందికి పేరు పేరునా అభినందనలు తెలిపారు. అనంతరం స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ దృష్యా విద్యుత్ భవన్ ప్రాంగణంలోని పరిసరాలను శుభ్రం చేసి చెట్లు నాటారు. ఈకార్యక్రమంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా జీవించడానికి యోగా సాధన తోడ్పడుతుంది : ఎస్పీ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ పెరేడ్ మైదానంలో సామూహిక యోగాసనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎస్‌బీ, రూరల్, హెచ్‌జి డీఎస్పీలు, ఏవోలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యోగా అనేది ఆధ్యాత్మిక సమాజంలో కొన్ని వందల సంవత్సరాల నుండి భారతీయ వారసత్వ సాంస్కృతిలో భాగమని, మనం ప్రపంచానికి అందిం చిన విలువైన బహుమతుల్లో ఒకటిని తెలియజేశారు. యోగ అంటే కేవలం ఆసనాలే కాదని, శరీరం, మనసు మధ్య సమతుల్యం ఏర్పరుస్తుందని, యోగాని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగంగా చేసుకోవాలని, దీనిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ప్రతి ఒక్కరు యోగాను అలవాటు చేసుకోవాలని వారు ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. అదేవిధంగా యోగా యొక్క గొప్పతనాన్ని ప్రపంచవ్యాప్తంగా చేయాలని ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ 2015 జూన్ 21న ఐక్యరాజ్య సమితిలో ప్రవేశపెట్టి నాటి నుండి ప్రతి సంవత్సరం జూన్ 21న ప్రపంచ యోగ దినోత్సవంగా ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లో జరుపుకుంటు న్నామన్నారు. అనంతరం యోగా గురువు హెచ్‌సి మురళి ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ సిబ్బంది వందమంది సామూహికంగా అపాన వాయు ముద్ర, ప్రాణాయామం, చిన్మయముద్ర, జ్ఞానముద్ర, నమస్కారం మొదలైన యోగా సనాలు నిర్వహించారు. అనంతరం యోగా గురువును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ డీఎస్పీ శ్రీనివాసరావు, రూరల్ డీఎస్పీ గట్టమనేని శ్రీనివాసరావు, హెచ్‌జి డీఎస్పీ వెంకటరమణ, ఈవో చంద్రమౌళి, ఏ ఏఓ ఖతీజాబేగం, సూపరింటెండెంట్ శిరీష, ఎస్‌బి-2 సీఐ శ్రీనివాసరెడ్డి, డిసి ఆర్బి సీఐ రామారావు, ఎస్సీ ఎస్టీ సెల్-1 సీఐ జగన్మోహన్ రావు, ఆర్ఐ- అడ్మిన్ అంకమరావు, ఆర్ఐ వెల్ఫేర్ శ్రాజారావు, ఆర్ఐ హెచ్‌జి పౌల్ రాజ్ సూపరింటెండెంట్స్, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిడిని జయించాలంటే యోగానే సరైన మార్గం





**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ నందు 11వ యోగ డే దినోత్సవం మండల ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని 171 కేంద్రాలలో సుమారు 20,970 మంది మండల సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది విద్యా ర్థులతో యోగ ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగా టీచర్ గ్రీష్మ, ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ మాట్లాడుతూ.. పిల్లలకు యోగ ఎలా చేయాలో నేర్పించి, యోగా చేయడంవల్ల కలిగే ప్రయోజనాలు వివరిం చారు. అనంతరం విద్యార్థులు చేత యోగా ఆసనాలు వేయించారు. అనం తరం ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో బీపీ షుగర్ థైరాయిడ్ లాంటి వే కాకుండా పిల్లల్లో ఊబకాయం లాంటి ఆరోగ్య సమస్యలు ఎక్కువై పోయాయని, దానివల్ల ఆరోగ్యాన్ని కాపాడేందుకు హాస్పిటల్ చుట్టూ తిరు గుతూ ధనాన్ని సమయాన్ని కోల్పోవడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు సూర్యోదయానికి ముందు నిద్రలేచి యోగా చేయడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు తగ్గించుకోవడమే కాకుండా, నిత్యం ఉల్లాసంగా ఆరోగ్యంగా గడపడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. నిత్యం యోగా చేస్తే, హాస్పి టల్‌కి వెళ్లాల్సిన అవసరమే ఉండదని, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. అనంతరం యోగా శిక్షణరాలు గ్రీష్మను శాలువాతో సన్మానించి నగదు పురస్కారంతో సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్, మండల తాసిల్దారు సుభద్ర, మండల వ్యవసాయ అధికారి హైమావతి, మండల విద్యాశాఖ అధికారి-2 డాక్టర్ సుప్రియ, ఏపిఎం చంద్రశేఖర్ జడ్పీ హైస్కూల్ సైదాపురం ప్రధానోపాధ్యా యులు శ్రీనివాసులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, వెలుగు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాతో శారీరిక మానసిక ఉల్లాసం : సీఈఓ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని మానసిక ఉల్లాసంతో పాటు వ్యక్తి యొక్క అంతర్గత పరి వర్తనకు మంచి మార్గం అని అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జి క్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా కృష్ణపట్నం పోర్టులో నిర్వహించిన యోగ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ.. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా నాణ్యమైన మార్పులను తీసుకురావచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను ఒక దినచర్యగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈషా ఫౌండేషన్ సభ్యులు తేజేషా దండు, ఆయిషా షేక్ బ్రహ్మ పమిడి, పోర్టు ఉద్యోగులు కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

## 35వ డివిజన్‌లో యోగాంధ్ర



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ పరిధిలోని 35వ డివిజన్‌లో ఉన్న వార్డ్ సచివాలయం వద్ద శనివారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వార్డు సచివాలయం అడ్మిన్ సయ్యద్ అబ్దుల్ జబ్బర్ తెలిపారు. యోగ వల్ల ఉపయోగాలను అక్కడివారికి 35వ డివిజన్ టిడిపి ఇన్‌చార్జ్ బర్నా బాస్, కోఆర్డినేటర్ షంషుద్దీన్‌లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం అన్నిచోట్ల యోగాంధ్రకార్యక్రమాలు జరుగుతున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గురవయ్య, 35వ డివిజన్ వార్డు సచివాలయం కార్యదర్శులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కావలి ఎడవల్లిలో యోగాంధ్ర కార్యక్రమం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం కావలి ఎడవల్లి గ్రామంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకురాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి పిలుపుమేరకు ఏఎస్ పేట మండలం కావలి యడవల్లి గ్రామం నందు మాజీ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు ఏలూరి మాలాద్రి నాయుడు ఆధ్వర్యంలో యోగా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి వెలుగు ఏపీఎం సతీష్, గ్రామ సర్పంచి ముప్పూరి ధనమ్మ వార్డు సభ్యులు మోహన్ రావు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్లు గ్రామ ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఏలూరు మాలాద్రి నాయుడు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవితంలో యోగ అనేది ఒక అలవాటుగా మారాలని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలని పిలుపునిచ్చారు యోగాతో శారీరక ఆరోగ్యం మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.

# ఇరుకళల పరమేశ్వరి దేవి సన్నిధిలో యోగా దినోత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలో వేంచేసియున్న శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నిర్దేశించిన విధంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపుమేరకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి, అర్చకులు, సిబ్బంది, ఇతర దేవస్థాన కార్యనిర్వహణాధికారులు సంయుక్తంగా యోగా సాధన చేయడం జరిగింది. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ.. నిత్య జీవితంలో యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ యోగా సాధనలో మనకు కావలసిన ఆరోగ్యం, ఆనందం లభిస్తాయని 84 యోగా క్రియలలో ముఖ్యమైనవి ప్రతిరోజు యోగా సాధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొదటిగా ప్రకృతికి, సూర్యనారాయణస్వామికి, పంచ భూతాలకు నమస్కరించి ఓంకారంతో మొదలై శ్వాస మీద ధ్యాస కార్యక్రమాన్ని, యోగా ఆసనాలను చేయడం జరిగింది. అనంతరం స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా దేవస్థాన ఆవరణలో, బయట పలు రకాల ఫల వృక్షాలను (మామిడి, ఉసిరి, జామ, సపోట, పగడ) జతలుగా చెట్లను సామూహికంగా నాటడం జరిగింది. అనంతరం స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా దేవస్థాన పరిసరాలను, శౌచాలయాలను పరిశుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి వి.గిరికృష్ణ, ముఖ్య అర్చక చంద్రశేఖర్ స్వామి, అర్చకులు దైవాంజ్ఞనాచార్యులు స్వామి, జయప్రకాష్ స్వామి మరియు ఇందుకూరుపేట గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి మోహన్ కుమార్, కొరుటూరు గ్రూప్ టెంపుల్స్ కవిత, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొనడం జరిగిందని కార్యనిర్వహణాధికారి వి.గిరికృష్ణ తెలిపారు.

# ఆరోగ్య స్వర్ణాంధ్ర సాకారమే యోగాంధ్ర అంతిమ లక్ష్యం : మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆరోగ్య స్వర్ణాంధ్ర సాకారం యోగాంధ్ర 25 లక్ష్యమని, యోగాను రోజువారి దినచర్యలో ఒక భాగంగా చేసుకోవడం ద్వారా ప్రతి ఒక్కరి ఆరోగ్యం సురక్షితంగా ఉంటుందని, మానసిక ఒత్తిడిని జయించాలంటే యోగానే సరైన మార్గం అని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. పెరుమాళ్ళ పాడు వ్యవసాయ క్షేత్రంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి పలువురితో కలిసి యోగాలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'యోగాంధ్ర' అనే ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టడం దేశం గర్వించదగ్గ విషయం అని మంత్రి ఆనం తెలిపారు. నేడు యావత్ ప్రపంచమంతా మన ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తోందని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ దృఢ సంకల్పంతో, ఆంధ్రప్రదేశ్ రథసారధి చంద్రబాబు నాయుడు కృషి, పట్టుదలతో, యువనేత నారా లోకేష్ సంకల్పంతో ఈ కార్యక్రమం ఘనంగా జరుగుతుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. యోగా చేయడం ద్వారా వచ్చే ఫలితాలను ప్రభుత్వం విశాఖపట్నం వేదికగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంతో దేశమంతా మనవైపు గమనిస్తోందన్నారు. యోగ అనేది శారీరకంగా, మానసికంగా దృఢంగా నిలబెట్టే ప్రాచీన భారతీయ సంపద అని, దీనిని ప్రోత్సహించటం ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించి యువతలో ఆరోగ్యవంతమైన జీవనశైలి పట్ల అవగాహన పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. జీవితంలో ఒత్తిడిని జయించాలంటే యోగా సరైన మార్గం అని మంత్రి ఆనం తెలిపారు. అనేక ఆలయాలలో నిర్వహించిన ఈ యోగా సెషన్లు ఆలయ అధికారులు, భక్తులు, స్థానిక యువత ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు అయ్యారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మోడీ మాటల వ్యక్తి కాదు.. చేతల వ్యక్తి : బీజేపీ నేత మిడతల రమేష్

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** కేంద్రంలో మోడీ 11 ఏళ్ల పాలనపై వికసిత భారత్ ప్రతజ్ఞ కార్యక్రమం మూలాపేటలో జరిగింది. మోడీ అభివృద్ధి పథకాలను మహిళలు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నేత మిడతల రమేష్ మాట్లాడుతూ.. 11 ఏళ్లలో అవినీతి రహిత పాలన జరిగింది. దేశంలో కరెంట్ కాంతులు కనిపించని 18 వేల గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించారు. డబ్ల్యూ హెచ్ఓ నివేదిక ప్రకారం భారత్లో మోడీ 11 ఏళ్ల పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుండి విముక్తి చెందారు. పేదరికం 22 శాతం నుండి 5.5శాతం తగ్గింది. ఆపరేషన్ సింధూర్‌పై ట్రంప్‌కు మోడీ మోకరిల్లాడని అందుకే మాట్లాడకుండా మౌనమునీ లా ఉన్నాడని కాంగ్రెస్ కమ్యూనిస్టులు దేశవ్యాప్తంగా ప్రచారం చేశారు. కెనడాలో జరిగిన జి-7 సదస్సులో మోడీ మాటల మాంత్రికుడిలా తనదైన శైలిలో మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్ కాల్పుల విరమణలో అమెరికా ప్రమేయం లేదని ట్రంప్ చేత ప్రకటన చేయించ గలిగారు. మరోవైపు సౌదీ రాజు సహాయంతో భారత్ కాల్పుల విరమణ జరిగిందని పాకిస్తాన్ ఉప ప్రధాని ప్రకటించారు. మోడీ మౌనంగానే భారతదేశ సైనికశక్తి ప్రపంచానికి అర్థమయ్యేటట్లు చేశారు.



**కార్యకర్తల ప్రతిజ్ఞ :** దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించే దిశగా 2047 వికసిత భారత్ నిర్మాణానికి ప్రతి కార్యకర్త తను మన ధనం ద్వారా సహకరించాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి ప్రతిజ్ఞ చేయించారు. మరో 10 సంవత్సరాలు మోడీ పాలనలో భారత్ అభివృద్ధిలో ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంటుందని రాజేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పద్మావతి, చిలకా ప్రవీణ్, ఏవి రమణయ్య, నాగలక్ష్మి మనో్శ్రావ్య, ఏవి సుబ్బయ్య, గంగుల జనార్ధన్ కే.శివ కుమార్. చంద్ర, చిట్టిబాబు, శిరీష సృజన సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బ రామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 11వ అంతర్జాతీయ యోగా డే (యోగాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర)ను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి,

## ఆర్ఎస్ఆర్‌లో 11వ అంతర్జాతీయ యోగా డే

యోగాసనాలలో 30యేళ్లు పైగా నిపుణులైన టి.శ్రీరామచంద్రమూర్తిని ఆహ్వానించి వారి ఆధ్వర్యంలో యోగ దేను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అతిధి మాట్లాడుతూ.. ప్రతిరోజు కొంత సమయం కేటాయించి యోగ చేసినట్లయితే ఆరోగ్యం ఉంటారని ఎలాంటి రుగ్మతలు లేని జీవితం సాగిపోతూ ఉంటుదని తెలిపారు. ముఖ్య ఉదాహరణ మన ప్రస్తుత ప్రధాన మంత్రి నరేంద్రమోధీ, అలాగే రమణ మహర్షి, రాందేవ్ బాబా వంటి వారు ఎంతో ఆహ్లాదకరంగా ఆరోగ్యంగా ఉండడానికి ప్రధాన మందు యోగా అని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఏవో ఆర్‌వి రమణారెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని యోగ ఆసనాలు వేశారని తెలిపారు.

## రంగనాధుని సన్నిధిలో యోగాంధ్ర



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలో వేంచేసియున్న శ్రీ తల్పగిరి రంగనాధ స్వామి వారి దేవస్థానం నందు 11వ అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం 6.30 నుండి 7.30 గంటల వరకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి జే.శ్రీనివాస రావు, దేవస్థాన సిబ్బంది, జిల్లా సహాయ కమీషనర్, దేవాదాయశాఖ, నెల్లూరు వారి కార్యాలయ సిబ్బంది, కార్యనిర్వహణాధికారులు యోగాంధ్ర కార్యక్రమం నందు పాల్గొనడం జరిగిందని ఆలయ అధికారులు తెలిపారు.

## వెంకటాచలంలో యోగాంధ్ర దినోత్సవం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** జడ్పీ పాఠశాల ఆవరణంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. సుమారు 600 మంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో ర్యాలీ, యోగా ఆసనాలు, శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి రావూరు రాధాకృష్ణమ నాయుడు, ఎంపీడీఓ కల్పన, తహసిల్దార్ శ్రీనివాసులు, సీఐ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కసుమూరులో యోగా దినోత్సవం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కసుమూరులో యోగా కార్యక్రమం నిర్వహించబడింది. వెంకటాచలం మండల కమిటీ తరపున నేతలు పాల్గొని యోగాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు మందా వెంకటేష్, ఉపాధ్యక్షుడు కడివేటి బాలకృష్ణ, మస్తాన్, ప్రధాన కార్యదర్శి తాటిపర్తి చలపతి, సంయుక్త కార్యదర్శి మంద మహేష్ పాల్గొన్నారు.

## కామాక్షితాయి సన్నిధిలో యోగా దినోత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జొన్నవాడ క్షేత్రం శ్రీ మల్లికార్జున స్వామి సమేత శ్రీ కామాక్షితాయి దేవస్థానం నందు11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం ఆలయ ప్రాంగణంలో యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. యోగ సాధకులు గొల్లనపల్లి శ్రీధర్ శర్మ, నేలనూతల భాస్కర రామ్మూర్తి యోగా శిక్షణ ఇచ్చారు. యోగ చేయుట వలన వచ్చే లాభాలు గురించి వివరించారు. కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణ అధికారి శ్రీ అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి, జొన్నవాడ గ్రామ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య, ఆలయ అర్చకులు, వేద పండితులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారని సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

# యోగాతో ఆరోగ్యం, ఆయుష్షే కాదు జీవన విధానం మెరుగవుతుంది



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** యోగాతో ఆరోగ్యం, ఆయుషే కాదు జీవన విధానం పెరుగుతుందని ప్రముఖ సీనియర్ హీరోయిన్ కళాభినేత్రి వాణిశ్రీ అన్నారు. కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, (దిపిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా), శేష ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం, బుజబుజనెల్లూరు లోని శేషు స్కూల్ ఆవరణం నందు నందు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన కళాభినేత్రి వాణిశ్రీ మాట్లాడుతూ.. నిత్యం యోగా చేయడం ద్వారా మనశ్శాంతి, ఆరోగ్యం, ఆయుషుతోపాటు జీవన విధానం పెరుగుతుందని అన్నారు. చిన్నతనం నుంచి యోగా చేస్తే జీవితకాలం ఆరోగ్యంగా జీవించవచ్చున్నారు. తల్లి లాంటి యోగాని దైవం మనకు అందించిందన్నారు. భారతదేశ యోగ ప్రక్రియ ప్రపంచాన్ని ఆకర్షించిందన్నారు. నాకు వివాహమై ఇద్దరు పిల్లలు పుట్టిన తర్వాత 120 కిలోలు పెరిగినానని, మా వారు డాక్టర్ అయినను నా బరువును తగ్గించేందుకు ఎంతవరకు సహాయపడలేదని, ఒకసారి నెల్లూరు సమీపంలో ఒక యోగ ఆశ్రమం నందుచేరి ఒక సంవత్సరం ఎనిమిది నెలల కాలంలో దాదాపు 65 కేజీలు పైగా బరువు తగ్గానని, ఎలాంటి సర్జరీలు గానీ మాత్రలు గాని, మందులు గాని వేసుకోకుండా కేవలం యోగా ద్వారా కొన్ని రకాల ఆరోగ్య సూత్రాలు, ఆహార నియమాలు పాటించి బరువు తగ్గానన్నారు. యోగాను మన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నారాయణ మెడికల్ గ్రూప్స్ ఏజీఎం చౌకచర్ల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. అందరికీ యోగ మంచిదే అయిన కొన్ని సమయాల్లో జాగ్రత్తలు పాటించాలన్నారు. గుండె జబ్బుతో బాధపడేవారు యోగా విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. రక్తపోటు అదుపులో లేనివారు, లేచి నిలబడితే కళ్ళు తిరిగేవారు, తల కిందకి వంచి చేసే శీర్షాసనాలు వంటివి చేయకూడదన్నారు. కొందరికి వేగంగా శ్వాస తీసుకోవడం, శరీరాన్ని ఒక వైపు తిప్పే ఆసనాల వంటివి ప్రమాదకరం కావచ్చు అన్నారు. సమస్యలు ఉన్నవాళ్లు, గర్భిణీలు అనుభవం ఉన్న నిపుణుల పర్యవేక్షణలోనే యోగా సాధనం చేయడం ఎంతో మేలు అన్నారు. క్యాన్సర్ లేదా క్యాన్సర్ రహిత కణితి, రెటీనా విడివడటం, మధుమేహం, మూర్ఛ, గుండె జబ్బు, అధిక రక్తపోటు, హెచ్ఐవి మరియు శారీరక వైకల్యం ఉన్నవారు నిపుణుల సలహాతో మాత్రమే యోగా చేయడం ఉత్తమం అన్నారు. యోగ మాస్టర్ పెంచలయ్య మాట్లాడుతూ.. చాలామందికి యోగాకు వ్యాయామాలకు తేడా తెలియదని, చూడ్డానికి రెండు ఒకేలా ఉంటాయి. కానీ చాలా తేడా ఉందన్నారు. వ్యాయామాల్లో బలానికి, వేగానికి ప్రాధాన్యత ఎక్కువ అని, దీనివల్ల కండరాలు పెరిగి శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు. అయితే మనం ఏ అవయవాలతో వ్యాయామం చేస్తాము ఆ కండరాలే పెరుగుతాయి అన్నారు. కానీ యోగా అలా కాదని



శరీరం మొత్తంపై ప్రభావం చూపుతోందన్నారు. అవయవాల కదలికలన్నీ సరళంగా మారుతాయి అని, శరీరం మొత్తం పటిష్టంగా మారుతుంది అన్నారు. యోగాలో శరీర కదలికలు నెమ్మదిగా ఉంటే వ్యాయామాల్లో వేగంగా సాగుతాయి అన్నారు. యోగాలో స్పందనలు, రక్తపోటు స్థిరంగా ఉంటాయని తెలిపారు. అనంతరం విశిష్ట అతిథిగా విచ్చేసిన సినీ నటి వాణిశ్రీని నిర్వాహకులు పీఎంపీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, శేషు స్కూల్ కరస్పాండెంట్ ఆదిశేషు షీల్డ్, శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించినారు. ఈ కార్యక్రమంలో 25 డివిజన్ కార్పొరేటర్ బద్దెపూడి నరసింహ గిరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, జిజిహెచ్ అసిస్టెంట్ సివిల్ సర్జన్ డా.బద్దిపూడి సురేంద్ర, పీహెచ్‌పీ జిల్లా గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, కోశాధికారి దేవరకొండ శ్రీనివాసులు, రూడ్స్ ట్రస్ట్ చైర్మన్ రసూల్, దూడల ప్రసాదరావు, నాగేశ్వరరావు, సాయి, షఫీ, కరిముల్లా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వీఎస్‌యూలో ఉత్సాహభరితంగా యోగా దినోత్సవం






**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ప్రాంగణం శుక్రవారం ఉదయం యోగా ఉత్సవంతో గళగళలాడింది. 'ఒకే భూమికి–ఒకే ఆరోగ్యానికి యోగా' అనే థీమ్‌పై 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశ్వవిద్యాలయం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా వైజాగ్‌లో నిర్వహించిన యోగాంధ్ర–2025 కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయగా, ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో సందేశాల ద్వారా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రముఖ యోగా గురువు కె.భార్గవ్ కృష్ణ ఆధ్వర్యంలో సాధారణ యోగా ప్రోటోకాల్ ప్రదర్శించబడింది. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు 'హరిత యోగా' కార్యక్రమాన్ని ప్రారంభించి, పచ్చదనం కోసం మొక్కలు నాటి సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యంతోపాటు ప్రకృతిని కాపాడే దిశగా కూడా ప్రతి ఒక్కరు చైతన్యంతో ముందుకు సాగాలి' అని పిలుపునిచ్చారు. ఉపకులపతి కుటుంబ సభ్యురాలు పద్మావతి ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. కె.సునీత మాట్లాడుతూ.. 'యోగా మనిషికి శారీరక, మానసిక ఆరోగ్యానికి మార్గదర్శకమవుతుందని, విద్యార్థులు దీన్ని జీవిత శైలిగా అవలంబించాలి' అన్నారు. కార్యక్రమ విజయవంతతకు ఎన్ఎస్ఎస్ సెల్ సహకారాన్ని ఆమె ప్రశంసించారు. డీన్, డైరెక్టర్లు, అధ్యాపకులు, అధికారులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మానసిక ఉల్లాసం, దృఢమైన శరీరానికి యోగ అవసరం

### అధికార పార్టీ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మానసిక ఉల్లాసం, దృఢమైన శరీరం ఉండాలంటే తప్పనిసరిగా యోగ చేయాల్సిన అవసరం ఉందని తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ గౌరవాధ్యక్షులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ అన్నారు. శనివారం బ్రహ్మ దేవి గ్రామంలో జడ్పీ హైస్కూల్ నందు అంతర్జాతీయ పదకొండవ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సాగునీటి సంఘం అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, మండల విద్యాశాఖ అధికారులు సిబ్బంది విచ్చేశారు. ఈ సందర్భంగా సూర్య నమస్కారాలతోపాటు వివిధ యోగాసనాలు చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి అధికార పార్టీ నాయకులు కొత్తపల్లి మాట్లాడారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. యోగా చేయడం వల్ల ఆరోగ్యం చక్కగా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రతిరోజు యోగ అలవాటు చేసుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలన్నారు. యోగ ప్రతి మనిషికి అవసరమైన విషయాన్ని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నవాడలో యోగా దినోత్సవ యోగాంధ్ర



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు మండలం వెన్నవాడ గ్రామ పంచాయతీ సచివాలయం పరిదిలో శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర–2025కు ముఖ్యఅతిథిగా ఆత్మకూరు మండలం ఐకెపి ఏపివో హరి హాజరయ్యారు. వెన్నవాడ గ్రామ పంచాయతీ కార్యదర్శి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో వెన్నవాడ గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ జనసేన పార్టీ నాయకుడు పసుపులేటి శ్రీరామ్ అధ్యక్షతన 200 మంది గ్రామ ప్రజలతో యోగ ఆసనాలు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా టిడిపి యూనిట్ ఇంచార్జ్ ఏలూరు కిరణ్ నాయుడు, దిశంచర్ల మాధవ్ నరసింహ, సచివాలయ వ్యవసాయ సహాయకురాలు ఐ.దీప, డిజిటల్ అసిస్టెంట్ ఖాజా బాబు, పొదుపు సీసీ, వెన్నవాడ పీఏసీ కార్యదర్శి సురేష్, ఏఎన్ఎం, ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్ నరసింహారెడ్డి, వివోఏ కళ్యాణి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగాతో మనసు ఉల్లాసం ఆరోగ్యం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** యోగాతో మనసుఉల్లాసం ఆరోగ్యం ఉంటుందని ఎంపీడీవో అప్పాజీ పేర్కొన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని 12 సచివాలయాల పరిధిలో 118 ప్రదేశాల్లో యోగాసనాలు నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో తహసీల్దారు రాంమోహన్, పోలీసే స్టేషన్లో ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎల్.నారాయణస్వామి, ప్రభత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వత్తిడిని దూరం చేసే దివ్య సాధనం యోగా అని వివరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఒత్తిడిని దూరం చేసే దివ్య సాధనం యోగా : డా జి.కృష్ణారెడ్డి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాల ఉదయగిరిలో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి అసోసియేట్ డీన్ డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. యోగా నేటి ఆధునిక పరిస్థితుల్లో మనుషులు మానసిక ఒత్తిడికి లోనవుతున్న నేపథ్యంలో ఒత్తిడిని దూరం చేయడానికి యోగ ఒక దివ్య సాధనంగా ఉపయోగపడుతుందని అన్నారు. యోగాంధ్రలో భాగంగా శనివారం కళాశాల నందు నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా యోగా సాధన చేశారు. యోగ యొక్క ప్రాధాన్యత వారికి వివరించారు. సింధు నాగరికత కాలం నుంచి నేటి వరకు యోగ మానసిక ఒత్తిడిని దూరం చేస్తూ మహారోగ్యాన్ని ఇస్తుందని అన్నారు. నేడుప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో యోగాలో మనం విశ్వ గురువుగా నిలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా టీచర్ రంగనాయకులు విద్యార్థుల వ్యవహారాల అధికారి డాక్టర్ టి.గోపికృష్ణ జాతీయ సేవ పథకం అధికారి డాక్టర్ జి.రమేష్ డాక్టర్ దుర్గాప్రసాద్ ఫిజికల్ డైరెక్టర్ రమణ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కమల ప్రియ చంద్రబాబు వేణుగోపాల్ ధనుంజయ చారి లక్ష్మీనారాయణ ప్రవీణ్ విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాయింట్ పట్టాదారులను సబ్ డివిజన్ రైతులుగా నమోదు చేస్తున్నాం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో జాయిన్ పట్టాదారులు గా నమోదైన రైతుల భూములను ఉచితంగా సబ్ డివిజన్ చేస్తున్నట్లు తహసీల్దార్ ఎల్.రామ్మోహన్ పేర్కొన్నారు. శనివారం ఆయన తహసిల్దార్ కార్యాలయంలో విలేఖర్లతో మాట్లాడుతూ.. మండలంలో రీ సర్వే జరిగిన గ్రామాలు ఆ గ్రామాల్లో జాయింట్ పట్టాదారులుగా ఉన్న రైతుల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాయింట్ పట్టాదారులుగా నమోదైన రైతులకు ప్రభుత్వ సంక్షేమా పథకాలైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను పొందడంలో ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం సబ్ డివిజన్ డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. రెవెన్యూ విభాగం సబ్ డివిజన్ నమోదు కోసం కేవలం 50 రూపాయలు గ్రామ సచివాలయంలో చెల్లించి జాయింట్ పట్టాదారులుగా భూములను సబ్ డివిజన్ చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 30వ తేదీ లోగా అర్హులైన రైతులు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీటిలో కోర్టు కేసులు వున్నా భూములు తప్ప, వివాదాల భూములు మినహాయింపు అన్నారు. ఈ అవకాశన్ని రైతులు వినియోగించు కోవాలన్నారు. గ్రామ సర్వేయర్లలు, వీఆర్వోలు గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

# ఆరోగ్య భారత్ సాకారమే యోగాంధ్ర అంతిమ లక్ష్యం : ఎంపీడీఓ భార్గవి



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** ఆరోగ్య భారత్, సాకారం యోగాంధ్ర 2025 లక్ష్యమని, యోగాను రోజువారి దినచర్యలో ఒక భాగంగా చేసుకోవడం ద్వారా ప్రతి ఒక్కరి ఆరోగ్యం సురక్షితంగా ఉంటుందని, మానసిక ఒత్తిడిని జయించాలంటే యోగానే సరైన మార్గం అని ఎంపీడీఓ భార్గవి పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సమీరారెడ్డితో కలిసి యోగా లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి భార్గవి మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'యోగాంధ్ర' అనే ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టడం దేశం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ప్రతిరోజు విద్యార్థులు ఒక సంకల్పంతో ఈయోగా చేయడం ద్వారా జ్ఞాపకశక్తి, చదువులో చురుకుదనం, మెరుగైన ఫలితాలను సాధించవచ్చని తెలిపారు. యోగా అనేది శారీరకంగా, యువతని మానసికంగా దృఢంగా నిలబెట్టే ప్రాచీన భారతీయ సంపద యోగ అని, దీనిని ప్రోత్సహించటం ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించాలని తెలిపారు. అనంతరం వైద్య అధికారిని స్వప్న మాట్లాడుతూ.. మండలంలోని ఆరోగ్య సిబ్బంది ప్రతి గ్రామంలోని ప్రజలకు యోగ యొక్క ఆవశ్యకతను వివరించాలని తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ సమీరారెడ్డి మాట్లాడుతూ.. యోగా చేయడం వల్ల యువతలో ఆరోగ్యవంతమైన జీవనశైలి, విద్య పట్ల అవగాహన పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. అనంతరం మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కలివేల జ్యోతి మాట్లాడుతూ జీవితంలో ఒత్తిడిని జయించాలంటే యోగా సరైన మార్గం అని తెలిపారు. యోగా అనేది ప్రాచీన సింధు నాగరికత నుంచి వస్తుందని తెలిపారు. యోగ యొక్క ఆవశ్యకతను ప్రతి విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులకు చుట్టుపక్కల వాళ్లకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నవరంలో యోగాంధ్ర కార్యక్రమం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం అన్నవరం గ్రామంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పిలుపుమేరకు జలదంకి మండలం అన్నవరం గ్రామంలో టీడీపీ నాయకులు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో యోగ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్లు గ్రామ ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పూనూరు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవితంలో యోగ అనేది ఒక అలవాటుగా మారాలని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలని పిలుపునిచ్చారు. యోగాతో శారీరక ఆరోగ్యం మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. అనంతరం ప్రపంచ వ్యాప్తంగా అడవులను పెంచడం వలన కరువు కాటకాల రాకుండా ప్రపంచం మనగడుతోపాటు, ప్రకృతి వైపరీత్యాల కాపాడుకోగలమన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యత కో మొక్క నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని సందర్భంగా ఆయన తెలియజేశారు.

# కంచర్ల రామయ్యకు దావా నివాళులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య మృతదేహానికి ఆత్మకూరుకు చెందిన రాష్ట్ర టీడీపీ నాయకుడు దావా పెంచలరావు నివాళులర్పించారు. రామయ్య మృతదేహాన్ని ఆయన శనివారం సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి మృతుడు కుటుంబసభ్యులకు సాను భూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ వడ్డెర సాధికార సమితి కన్వీనర్ చల్లా మాల్యాద్రి పాల్గొన్నారు.

# మండలంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలో అతర్జాతీయ యోగా దినోత్సవం శనివారం నిర్వహించారు. మండల కేంద్రమైన మర్రిపాడులో ప్రధాన పాఠశాలల్లోనూ, సచివాలయాల్లోనూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ యోగా దినోత్సవం ఉదయాన్నే జరపడంతో సందడి నెలకొంది. నిత్యం 10 గంటలకు హాజరయ్యే అధికారులు యోగా దినోత్సవాన్ని పునస్కరించుకొని ఉదయాన్నే ఆయా కార్యాలయాలకు చేరుకొని ఆసనాలు వేయడంతో పలువురు కూటమి ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు. యోగకు సంబంధించిన ఆసనాలు పూర్తయిన తర్వాత ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులచే మొక్కలు నాటించారు. ఒక్కసారిగా అధికారులతోపాటు టీడీపీ నాయకులు పాల్గొని దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడంతో పండుగ వాతావరణం నెలకొంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వాన్ని పలువురు అభినందించక తప్పలేదు.

# సీఎంకు యోగాంధ్ర దినోత్సవ శుభాకాంక్షలు

## టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చెంచలబాబు యాదవ్



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** విజనరీ లీడర్.. స్వర్ణాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు శనివారం 11వ యోగా దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ దృఢ సంకల్పం.. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో విశాఖపట్నం వేదికగా చేపట్టిన యోగాంధ్ర దినోత్సవం కార్యక్రమంతో ప్రపంచమంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూడటం గర్వకారణమన్నారు.

# వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని సున్నవారిచింతల గ్రామంలో సీతారాముల ఉత్సవాల్లో భాగంగా రెండోరోజైన శనివారం స్వామివార్ల కల్యాణోత్సవాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి వేదికపై కొలువుదీర్చారు. అనంతరం అర్చకుల మంత్రోచ్చరణాల నడుమ స్వామివార్ల కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామివార్లను ప్రత్యేక వాహనంలో ఏర్పాటు చేసి పూలతో అలంకరించి గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం చేపట్టారు. భక్తులు స్వామివారి వాహనం వెంట వార కడవతో నీరు పోసి కాయాకర్పూరం అందజేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, అందుకోసం విరివిగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని ఎస్ఐ కర్నాటి ఇంద్ర సేనారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులచే రంగనాయకులస్వామి ఆలయం నుంచి మెలు సన్బజార్ గుండా పంచాయతీ బస్టాండ్ వరకు నినాదాలతో కూడిన ర్యాలీ చేపట్టి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతారణ కాలుష్యం నుంచి బయట పడాలంటే ఏకైక మార్గం చెట్టు నాటడమేనన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నివారించి పడిమ తల్లిని కాపాడాలన్నారు. భూగర్భజలాల పెంపుకు ఇంకుడ గుంతల నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రతిఒక్కరు వ్యకితగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ వ్యాధులకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యోగాసనాలతో జీవన విధానం మెరుగుపడుతుంది

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సత్సంకల్పం.. భావితరాలకు మార్గదర్శకం
- శేషు ఇంగ్లీషు మీడియం స్కూల్.. పిఎంపి సేవలు అభినందనీయం
- 11వ అంతర్జాతీయ యోగాదినోత్సవంలో.. సీనియర్ నటి వాణిశ్రీ




**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** దైనందిన జీవితంలో ప్రతిరోజు క్రమం తప్పకుండా వేసే యోగాసనాల వల్ల మానవుని ఆరోగ్యం, మనశ్శాంతి, ఆయుష్షు తోపాటు జీవన విధానం మెరుగుపడుతుందని కళాభినేత్రి, సనియర్ నటి వాణిశ్రీ పేర్కొన్నారు. 11వ అంతర్జాతీయ యోగాదినో త్సవం సందర్భంగా శనివారం స్థానిక బుజబుజ నెల్లూరులోని శేషు ఇంగ్లీషు మీడియం స్కూల్లో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్.. శేషు ఇంగ్లీషు మీడియం స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాభ్యాసన కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన కళాభినేత్రి, సీనియర్ నటి వాణిశ్రీ మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే యోగాను అలవాటు చేసుకున్నట్లయితే జీవితకాలమంతా సంపూ ఆరోగ్యవంతుగా జీవించే అవకాశం ఉంటుందన్నారు. భారతదేశ యోగా ప్రక్రియ యావత్ ప్రపంచాన్నే ఆకర్షించిందన్నారు. తనకు వివా వాం జరిగి పిల్లలు పుట్టిన తర్వాత 120 కేజీల బరువు పెరిగానని, తన భర్త డాక్టర్ అయినప్పటికీ తన బరువును తగ్గించేందుకు సహాయపడే పరిస్థితి లేకపోయిందంటూ గుర్తు చేసుకున్నారు. ఒకసారి నెల్లూరు సమీపంలోని ఒక యోగాశ్రమం నందు చేరిన తాను 1సంవత్సరం 8 మాసాల కాలం పాటు యోగాభ్యాసన చేసి 65 కిలోలు బరువు తగ్గానని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో ఒకభాగంగా పాటించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సత్సంకల్పం.. భావితరాలకు మార్గదర్శకం కావాలన్నారు. శేషు ఇంగ్లీషు మీడియం స్కూల్.. పిఎంపి సేవలు అభినందనీయమని ప్రశంసించారు. అనంతరం మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నారాయణ మెడికల్ గ్రూప్స్ ఏజీఎం చౌకచర్ల భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. యోగా మంచిదే అయినప్పటికీ కొన్ని సమయ సందర్భాల్లో జాగ్రత్తలు పాటిం చాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా గుండెజబ్బుతో బాధపడేవారు, రక్తపోటు అదుపులో లేనివారు యోగా విషయంలో అప్రమత్తంగా ఉండా లని, ప్రధానంగా లేచినిలబడితే కళ్లు తిరిగే వారు తలకిందకు వంచి వేసే శీర్షాసనాలు వంటివి చేయకూడదన్నారు. అనారోగ్య సమస్యలు ఉన్న వారు, గర్భవతులు అనుభవజ్ఞులైన వైద్యనిపుణుల పర్యవేక్షణలోనే యోగా సాధన చేయడం శ్రేయస్కరమన్నారు. అనంతరం విశిష్ట అతిథిగా విచ్చేసిన కళాభి నేత్రి, సీనియర్ నటి వాణిశ్రీకి షీల్డ్ అందజేసి. శాలువా కప్పి సత్కరించిన నిర్వాహకులు బోనబోయిన ఆదిశేషు యాదవ్, శాఖవరపు వేణుగోపాలు తమకున్న గౌరవాభిమానాలను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ బద్దెపూడి నరసింహా గిరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, జిజిహెచ్ అసిస్టెంట్ సివిల్ సర్జన్ డాక్టర్ బద్దెపూడి సురేంద్ర, పిహెచ్పి జిల్లా గౌరవాధ్యక్షుడు అనుముల జయప్రకాష్ కోశాధికారి దేవర కొండ శ్రీనివాసులు, రూడ్స్ ట్రస్ట్ చైర్మన్ రసూల్, దూదల ప్రసాదరావు, నాగేశ్వరరావు, సాయి, షఫి, కరిముల్లా, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్ని పోలీస్ స్టేషన్‌లో విధిగా మొక్కలు నాటాలి : ఎస్పీ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆధ్వర్యంలో 'నీరు-మీరు' అనే అంశంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం నందు శనివారం స్వయంగా మొక్కలు నాటి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్‌లో ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని ఆదేశించారు. అదేవిధంగా భావితరాల వారికి మన అందించే ఆస్తి ఈ గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం అని తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా అడవులను పెంచడం వలన కరువు కాటకాలు రాకుండా ప్రపంచం మనుగడతో పాటు, ప్రకృతి వైపరీత్యాలను నుండి కాపాడుకోగలమన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం జిల్లా ఎస్పీతోపాటుగా పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ మొక్కలను నాటి సంరక్షణ కొరకు బాధ్యతలు తీసుకుంటామని తెలియజేశారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి యోగా, ఎస్ఏ ఎస్ఏ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్స్, పోలీస్ హాస్టల్స్, పోలీస్ కార్యాలయాలను మొక్కలు నాటి స్వచ్ఛత, శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' (ఎస్ఏ ఎస్ఏ) ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసరావు, రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, టౌన్ డీఎస్పీ సింధు ప్రియా, హెచ్‌జి డీఎస్పీ వెంకట్ రమణ, ఏవో చంద్రమౌళి, సూపరింటెండెంట్స్, ఇతర సీఐలు, ఆర్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత

## పొదలకూరు యోగాంధ్రలో ఎమ్మెల్యే సోమిరెడ్డి




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** యోగాతో శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తుందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. పొదలకూరు డివిఆర్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం ఉదయం జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన తన కుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కోడలు సోమిరెడ్డి శృతి రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ దేశం, ప్రపంచం మొత్తం ఈరోజు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తోందని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో ఈరోజు సుమారు రెండు కోట్ల మంది పాల్గొనడం ప్రపంచ రికార్డ్ అని అన్నారు. వైజాగ్ లో జరిగిన యోగాంధ్రలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనడం చరిత్రలో నిలిచిపోయే సంఘటన అవుతుందని తెలిపారు. సీఎం చంద్రబాబు ఆలోచనలు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారం, బిజెపి ఆశీర్వాదాలతో యోగాంధ్ర కార్యక్రమం విజయవంతమైందన్నారు. శనివారం పొదలకూరులో వెయ్యి మంది అభ్యాసకులతో కలిసి యోగ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే 800 కేంద్రాలలో ఈరోజు యోగ నిర్వహించడం చరిత్ర అని చెప్పారు. యోగా గురువు చింతక్రింద పెంచలయ్య అభ్యాసకులచే ఆసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

సూర్య
విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, అనంతసాగరం, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిడిఐ ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9000483583

## 23న యువతపోరు జయప్రదం చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** చంద్రబాబు కపట నాటకాలపై నిరసన వ్యక్తం చేస్తూ ఈనెల 23వ తేదీన జరిగే యువత పోరు కార్యక్రమంలో పాల్గొనాలని ఉదయగిరి వైసీపీ ఇంచార్జ్ మేకపాటిరాజగోపాల్ రెడ్డి శనివారంఒ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో నిరుద్యోగులు, విద్యార్థులకు హామీలు ఇచ్చి గెలిచాక వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు ద్రోహాన్ని ప్రశ్నించాలన్నారు. ఏడాది కాలం విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించకుండా నాటకాలు ఆడుతూ, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా ఎగనామం పెట్టిన చంద్రబాబు మోసాన్ని నిలదీద్దాం అన్నారు. అందరం కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. చంద్రబాబు చేసిన మోసాన్ని ఎండగడుతూ యువత గొంతుకై ప్రభుత్వాన్ని ప్రశ్నిద్దాం అన్నారు. జూన్ 23న కలెక్టరేట్ కార్యాలయం వద్ద నెల్లూరులో జరిగే ఈ మహాసభకి వైసిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## కార్పొరేషన్‌లో యోగాంధ్ర కార్యక్రమం



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** 11వ అంతర్జాతీయ యోగా దినో త్సవం పురస్కరించుకొని నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం ఉదయం యోగా భ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశిష్ట అతిథిగా పాల్గొన్న కార్యక్రమాన్ని లైవ్ కవరేజ్ ద్వారా ప్రదర్శించారు. కార్యక్రమంలో భాగంగా యోగా గురువులు ఆధ్వర్యంలో వివిధ రకాల యోగాసనాలను శిక్షణ ద్వారా నగరపాలక సిబ్బంది చేత అభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, సెక్రటరీ శ్రీలక్ష్మి, మేనేజర్ రాజేశ్వరి, అన్ని విభాగాల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు యోగాపై అవగాహన కలిగించాలి : డీఎం అండ్ హెచ్‌ఓ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రజలు తమ దయనందిక జీవితంలో వ్యాయామం చాలా అవసరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి వి.సుజాత వెల్లడించారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము నందు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రతి నెల 3వ శనివారం నిర్వహిస్తున్న 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛఆంధ్ర'లో భాగంగా డిఎం అండ్ హెచ్ కార్యాలయం నందు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేసి, తదుపరి కార్యాలయం ఆవరణంలో చెత్తచెదారములను తొలిగించి, చెట్లకు పాదులు చేసి నీరు పట్టడమైనది. ఈ సందర్భముగా డిఎం అండ్ హెచ్‌ఓ వి.సుజాత మాట్లాడుతూ.. ప్రజల తమ దయనందిక జీవితంలో కనీస వ్యాయాయం పట్ల శ్రద్ధ కనపరచకపోవడం, ఒత్తిడి జీవితం గడపడం వలన అసంక్రమణ వ్యాధులైన ఊబకాయం, మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధుల బారిన పడుతున్నారని, వీటికి గురికాకుండా ఉండాలంటే ప్రతిఒక్కరూ ప్రతి రోజు నడక యోగాసనాలు అవలంభించవలసినదిగా ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా ప్రజలను భాగస్వామ్యం చేసి, యోగా పై విస్తృత అవగాహన కల్పించారు. యోగా పై ప్రజలకు అవగాహన కార్యక్రమం కొనసాగించవలసినదిగా వారు ప్రతి రోజు యోగాసనాలు ఆచరించే లాగా, వారి దయనందిక జీవితంలో యోగా ఒక భాగం అయ్యేలా ప్రజలను చైతన్యవంతులను చేయవలసిందిగా వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమములో డిపిఎమ్‌ఓ డాక్టర్ రమేష్, డిఏంఓ హుసేనమ్మ, డెమో కె కనకరత్నం, న్యూక్లియస్ వైద్యాధికారి డాక్టర్ సురేంద్ర, డిఎస్‌ఓ డాక్టర్ బాస్కర్, డిపిహెచ్ఎన్‌ఓ మంజుల, ఎస్ఈ బాలాజి, ఏఓ నిశాంత్ రెడ్డి, సిపిఓ రాధా, ఫిజి యోథెరపిస్ట్ నరసింహులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాను జీవితంలో ఒక భాగంగా చేసుకోవాల్సి : ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ యోగా మహెూత్సవ కార్యక్రమాల్లో భాగంగా శనివారం కావలి పట్టణంలోని మినీ స్టేడియంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కావలి పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి పట్టణము నుంచి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొని యోగాసనాలు నిర్వహించారు. యోగా కార్యక్రమాన్ని తిలకిస్తూ యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వైజాగ్‌లో జరుగుతున్న యోగా కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రధాని మోడీ కృషితో జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రకటించి నేడు 11వ వార్షికోత్సవం జరుపుకుంటున్నామని గిన్నిస్ బుక్ రికార్డులను సాధించబోతున్నామని తెలిపారు. కొన్ని కోట్ల మంది ఒకేసారిగా ఆంధ్రప్రదేశ్లో చేసిన టువంటి దానికి ఒక వరల్డ్ రికార్డ్ని ఆంధ్రప్రదేశ్ సృష్టిస్తూ రెండో విధంగా ఐదు లక్షల మందితో ఒకే ప్రాంతంలో ఈరోజు ప్రధానమంత్రి చేతుల మీదగా జరగడం మరొక గిన్నిస్ బుక్ రికార్డుగా ఎక్కిందన్నారు ప్రతి కుటుంబం 30 నిమిషాల పాటు యోగ సాధన చేయగలిగితే అన్ని రకాల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వంశీ కృష్ణ కావలి మున్సిపల్ కమిషనర్ శ్రవణ్ కుమార్, కావలి డిఎస్పి శ్రీధర్, యోగ గురువులు వివిధ విభాగాల అధికారులు సిబ్బంది టిడిపి, బిజెపి, జనసేన, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా గెలిచి సంవత్సరం పూర్తి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు తీస్తూ నిరంతరం కావాలి సేవలుగా సేవలు అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న ఎన్‌డిఏ కావలి నియోజకవర్గం కూటమి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి గెలిచి సంవత్సరం రోజులు పూర్తి చేసుకున్న సందర్భంలో శనివారం కావలి దివ్యాంగుల కాలనీలో తెలుగు తమ్ముళ్లు సంబరాలు నిర్వహించారు. దివ్యాంగుల తో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా తిరువీధి ప్రసాద్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో భారీ మెజార్టీ గెలిచి నాయకుడిగా కాకుండా సేవకుడిగా కావలిని కాపు కాస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి అని వారు తెలిపారు. గెలిచిన తర్వాత అన్ని గ్రామాల్లో రోడ్లు రైల్వే అండర్ బ్రిడ్జిలు తో పాటు అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలను పరిగెత్తిస్తున్న ఎమ్మెల్యే కావ్యకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల వెంకట్రావు టిడిపి నాయకులు శివ బిట్రగుంట, వెంకట్రావు, అళహరి ఆవుల మంద శ్రీనివాసులు, పృథ్వి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహమ్మద్ పార్థివ దేహానికి నివాళి : ఎమ్మెల్సీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు 43వ డివిజన్ పెద్ద బజార్‌లో స్టా బీడీ సంస్థ అధినేత మగ్దుమ్ హుస్సేన్ పెద్ద కుమారుడు మహమ్మద్ హుసైన్ వురఫ్ చౌదరీ సాబ్ పార్థివదేహానికి శనివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్చార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నివాళులర్పించారు. మహమ్మద్ హుస్సేన్ వురఫ్ చౌదరీ సాబ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం మహమ్మద్ హుస్సేన్ వురఫ్ చౌదరీ సాబ్ కుటుంబ సభ్యులను పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు.

## జిల్లా బార్ కౌన్సిల్ అధ్యక్షులుగా అయ్యప్ప రెడ్డి ఎన్నిక



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మెట్ట ప్రాంతమైన ఏఎస్ పేట మండలం అనుమసముద్రం గ్రామానికి చెందిన పులిమి అయ్యప్పరెడ్డి అంచెలంచెలుగా ఎదుగుతూ జిల్లా బార్ కౌన్సిల్ చైర్మన్‌గా ఎన్నిక కావడంపై తన స్వగ్రామమైన ఏఎస్ పేట మండలం అనుముసముద్రం గ్రామంలో హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. నెల్లూరు న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం రాత్రి నెల్లూరులో జరిగాయి ఈ ఎన్నికల్లో మూడు ప్యానల్స్‌లు పోటీ పడగా వేనాటి ప్యానల్‌కు చెందిన పులిమి అయ్యప్ప రెడ్డి అధ్యక్షుడిగా విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో అయ్యప్ప రెడ్డికి126 ఓట్ల మెజారిటీతో విజయం సాధించినట్లు తెలిపారు గత 20 ఏళ్లుగా లాయర్ వృత్తిలో ఉన్నారు అయ్యప్ప రెడ్డి 8 ఏళ్లు ప్రభుత్వ లాయర్ (పిపి)గా పని చేసిన అనుభవం ఉంది. మూడు ప్యానెల్‌లకు జరిగిన ఎన్నికల్లో అయ్యప్పరెడ్డి ప్యానెల్ విజయం సాధించింది ఈ సందర్భంగా జిల్లా బార్ కౌన్సిల్ అధ్యక్షుడిగా ఎన్నికైన పులిమి అయ్యప్పరెడ్డి స్వగ్రామమైన అనుమసముద్రం గ్రామంలో ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. ఏఎస్పేట తదితర గ్రామాల్లో ఉన్న శ్రేయోభిలాషులు స్నేహితులు మండలంలోని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఉచితంగా సుగర్, బిపి పరీక్షలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మూరు మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు టెక్కె ప్రాంతంలో అపోలో క్లినికల్ లేబరేటరీ ఆత్మకూరు ఆధ్వర్యంలో శనివారం షుగర్ బిపి పరీక్షలను ఉచితంగా చేశారు. సుమారుగా వంద మందికి చేయడం జరిగింది. ఈ క్యాంపు యొక్క ముఖ్య ఉద్దేశం చాలా మందిలో షుగర్ లక్షణాలున్న బీపీ లక్షణాలున్న ఏదోలే అనుకుని వైద్యం చేపించుకోక తీవ్రమైనటువంటి అనారోగ్యానికి గురవుతున్నారు ఇటువంటి వారిని గుర్తించి వైద్య సేవలు అందించే దాంట్లో లాబరేటరీ ముందుంటుందని తెలపడం జరిగింది.

# నిత్య యోగాతో ఆరోగ్యకర జీవితం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలో శనివారం యోగా దినోత్సవం మండల అధికారులు ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని బాలుపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణంలో యోగా కార్యక్రమంను ఎంపీడీవో నాగేశ్వరప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వీరితో పాటుగా ఆత్మకూరు ఏఎంసీ చైర్మన్ అరికట్ల జనార్ధన్ నాయుడు పాల్గొని యోగా గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. యోగా ప్రతి ఒక్కరికి అవసరమన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ నిబద్ధతతో కూడిన అలవాటుగా చేసుకోవాలన్నారు. విద్యార్థులు కేవలం చదువు మాత్రమే కాకుండా యోగాను దినచర్యలో భాగంగా పాటించాలని సూచించారు. ఈ తరుణంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ, సచివాలయాల్లోనూ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల మాజీ కన్వీనర్ శాఖమూరు నారాయణ ఆరికట్ల పుల్లయ్య పంచాయతీ కార్యదర్శి సికిందర్ సచివాలయ సిబ్బంది పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** 2025 ఒక భూమి, ఒక ఆరోగ్యం కోసం యోగా. ఈ థీమ్ వ్యక్తిగత శ్రేయస్సు, గ్రహ ఆరోగ్యం మధ్య సంబంధాన్ని హైలైట్ చేస్తుందని, పర్యావరణ సామరస్యం, స్థిరత్వం, సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో యోగా పోషించే ముఖ్యమైన పాత్రను నొక్కి చెబుతుందని, నెల్లూరు రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.శైలేంద్ర కుమార్ తెలియజేశారు. అలాగే నెల్లూరు రూరల్ మండలలోని 13 సచివలయాల పరిధిలో 18795 మంది ప్రజలు యోగాంధ్ర కార్యక్రమంలో యోగా చేయుటకు నమోదు చేసుకోగా, వారిలో శనివారం 18043 మందికి 127 సెంటర్స్ నందు యోగా కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. అదేవిధంగా నెల్లూరు రూరల్ మండలం లోని 13 సచివలయాలకు 13 మంది ప్రత్యేక అధికారులను నియమించి కార్యక్రమం విజయవంతం చేయడమైనదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలం స్థాయి అధికారులు, గ్రామ సచివాలయం అధికారులు, స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 23న యువత పోరును విజయవంతం చేయండి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు నెల్లూరు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 23న జరగబోవు యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం యువతకు నిరుద్యోగ భృతి కింద నెలకు 3 వేల రూపాయలు అందిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఈరోజు ఆ హామీని మరచి నిరుద్యోగ యువతను మోసం చేశారన్నారు. అందుకు నిరసనగా ఈ నెల 23వ తేదీ నెల్లూరు ఓల్డ్ జడ్పీ కూడలి నుంచి కలెక్టరేట్ వరకు యువత, నిరుద్యోగులతో కలిసి ర్యాలీగా వెళ్లి కలెక్టర్‌కు మెమోరాండం అందజేయడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమానికి జిల్లాలోని యువత, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.